## ఘనంగా కళ్యాణ మండపం ప్రారంభోత్సవం : టీజి



**కర్నూలు విద్య, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కౌతాళంలో నూతనంగా నిర్మించిన శ్రీవాసవీ నగరేశ్వర కళ్యాణ మండపాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్ అమృత హస్తాలతో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నేషనల్ కో-ఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య, కర్నూలు జిల్లా అర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబ్రహ్మ నాగ సత్యనారాయణ, కౌతాళం అర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దు



**నంద్యాల క్రైం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న ఆటోలను సీజ్ చేసి రూ,1,24,200 జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. వాహన దారులు హెల్మెంట్ తప్పక ధరించాలన్నారు. రహదారి ప్రమాదాలు మానవ తప్పిదాలతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.

# నారా చంద్రబాబు నాయుడు అరెస్టు

- నంద్యాల్లో అర్ధరాత్రి నుంచి హైడ్రామా....
- సుమారుగా 1500 మంది పోలీసులు ముట్టడి
- ఉదయం 5.30గంటలకు చంద్రబాబును కలిసేందుకు అనుమతి ఇవ్వని ఎన్ఎస్‌జి సిబ్బంది
- ఉదయం అరెస్టు.....విజయవాడకు రోడ్డుమార్గంలో తరలింపు
- 2 గంటల పాటు లాయర్లకు, సిఐడి డిజిపికి వాదోపవాదాలు

•వివరాలు 2,4లో



**నంద్యాల, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రెండు మూడురోజుల్లో తనను అరెస్టు చేసే అవకాశం ఉందంటూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యాలు నిజమయ్యాయి. శనివారం నంద్యాలలో సిఐడి పోలీసులు ఆయనను అరెస్టుచేశారు. గత టిడిపి పాలనలో స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా ఖర్చుచేసిననిధుల్లో కుంభకోణం జరిగినట్లు సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.371 కోట్లు విడుదల చేసిందని అందులో రూ.241 కోట్లు దుర్వినియోగానికి పాల్పడినట్లు అరోపించింది. ఈకేసుకు సంబంధించిన చంద్రబాబును నిందితుడిగా పేర్కొంటు పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసులు విజయవాడకు తరలించేందుకు హెలిక్యాప్టర్ సిద్ధం చేసినప్పటికి చంద్రబాబు ఒప్పుకోక తన వెంబడి సిఐటితో పాటు ఎన్ఎస్‌జి కమాండోలు ఉండాలని మీపై నాకు నమ్మకం లేదని నా సొంత వాహనంలో వస్తానని తెలపడంతో పోలీసులు అంగీకరించారు. దీంతో గిద్దలూరు మీదుగా విజయవాడకు తరలించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ముగిం చుకొని శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో ఆర్కె ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. నంద్యాల జిల్లాకు చెందిన టిడిపి నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి, మాండ్ర వెంకట సుబ్బారెడ్డి తదితరులకు పార్టీ అభివృద్ధికి చర్చించారు. రాత్రి 12.30 గంటల ప్రాంతంలో పోలీసులు ఒక్కొక్కరికిగా ఆర్కె ఫంక్షన్‌హాల్ చేరుకోవడంలో టిడిపి నాయకులు, పోలీసులకు వాగ్వివాదం జరిగింది. అరెస్టు చేస్తారన్న వదంతులు పట్టణమంతా గుప్పన్నంగా వ్యాపించింది. పోలీసులు సుమారు 1500 మంది ఆప్రాంతానికి అర్థరాత్రి 2 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని అంతా తెల్లవారుజామున 4 గంటల వరకు కార్యకర్తలను తరిమి కొట్టారు.



## దేవుడున్నాడు.... అన్ని చుస్తున్నాడు



- చంద్రబాబు నీకు తగినశాస్తి జరిగింది
- రూ.370 కోట్లు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు - బోలోరా బ్యాచ్ చంద్రబాబు పక్కన
- 14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో లక్షల కోట్ల ప్రజాధనం దోపిడీ

**నంద్యాల క్రైం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:**

దేవుడు ఉన్నాడు అన్ని చుస్తున్నాడు. తప్పులేని వారు తన తప్పులు ఏరుగరా చట్టం తన పనితాను చేసుకుపోతుంది. చేసిన పాపాలకు కర్మ తప్పదని చంద్రబాబుకు తగిన శాస్తి జరిగిందని చట్టం ఏవరిని ఉపేక్షించదని చట్టం దృష్టిలో అందరికి ఒకే న్యాయం ఉంటుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే స్వగృహంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.370 కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ అరెస్టుపై ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిలు మీడియా సమావేశం నిర్వహించారు.

## గోవిందా..గోవిందా..!



- వైభవంగా శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం
- నాటి సర్దాపురమే..నేటి వెంకటాపురం
- వేలాధిగా తరలివచ్చిన భక్తులు

2లో

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**
పట్టణంలోని 28వ వార్డు వెంకటాపురం కాలనీలో వెలసిన శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం శ్రావణమాసం ఆఖరి శనివారం అంగరంగ వైభవంగా వేలాధి మంది భక్తుల నడుమ శనివారం సాయంత్రం గోవిందా..గోవిందా అనే నామస్మరణంతో రథోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.

**-శ్రావణమాసంలో..!** ఏటా వచ్చే శ్రావణ మాసంలో వెంకటాపురం కాలనీ ఒక పేరు ప్రఖ్యాతను సంపాదించుకుంది. మొదటి శనివారం వెంకటాపురం కాలనీ నుండి దాదాపు 800మందికి పైగా భక్తులు తుంగభద్ర నదికి వెళ్లి నీటిని తీసుకువచ్చి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఇలా చేయడం వల్ల ఊరికి మంచి జరగడమే కాకుండా ప్రతి రైతు తమ పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉంటారని నమ్మకం. అంతేకాక ఊరిలో వెలసిన దేవుళ్ల విగ్రహాలన్నింటికి జలాభిషేకం చేయడం జరుగుతుంది.

**- నాటి సర్దాపురంమే..నేటి వెంకటాపురం..!**

పూర్వ కాలంలో వెంకటాపురం కాలనీ ప్రజలు సర్దాపురం అనే ఒక గ్రామం ఉండేది. ఈ గ్రామంలో ప్రజలు నివసించే వారు. అయితే ఓ వృద్దురాలు రోజు కట్టెల కోసం ఆడవిలోకి వెళ్లేది. అయితే ఆడవిలో ఒక సర్పం తిరిగే అడుగుజాడలను పసికట్టింది. దీంతో రోజు ఆ సర్పం జాడలను చూసి వెనుతిరిగి వచ్చేది. ఒక రోజు కట్టెలు కొడుతున్న సమయంలో ఒక సర్పం ఒక కొండచాటుకు వెళ్లింది. వృద్దురాలు ఆ సర్పాన్ని వెంబడించి అక్కడ జరుగుతున్న సంఘటనను కళ్లతో చూసింది. ఒక బండరాయిపై శ్రీగుంటి రంగస్వామి నిద్రిస్తున్న సమయంలో ఆ సర్పం స్వామి వారికి నీడనిచ్చి సేదతీర్చేది. దీంతో వృద్దురాలు సర్దాపురం గ్రామ ప్రజలకు విషయం తెలియచేసింది. దీంతో ఊరి పెద్దలు స్వామి నిద్రించిన బండరాయిని గమనించగా స్వామి వారి ప్రతిరూపం కనపించింది. దీంతో సర్దాపురం గ్రామ ప్రజలంతా కలసి చందాలు వేసుకొని చిన్న దేవాలయం నిర్మించి ప్రతి శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. సర్దాపురం గ్రామ ప్రజలు ఊరి వదిలి స్వామి వారి చెంతకు చేరుకొని ఊరికి వెంకటాపురం అని నామకరణం చేశారు. అందుకే నాటి సర్దాపురం..నేడు వెంకటాపురంగా మారింది.

**- నాలుగో శనివారం వైభవంగా రథోత్సవం..!**

శ్రావణ మాసం నాలుగవ శనివారం శ్రీగుంటి రంగస్వామి రథోత్సవం కొన్ని వేల మంది భక్తు నడుమ వైభవంగా రథోత్సవం నిర్వహించడం జరుగుతుంది. శనివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం7గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు జిల్లా నలమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. వెంకటాపురం కాలనీ యువత భక్తులను ఆకర్షించే విధంగా కోలాటాలతో వారిలో ఆనందం వ్యక్తం చేసేలా చిందులు వేస్తూ కోలాటాలను కొనసాగిస్తారు. దీంతో భక్తులు ఎంతో ఆసక్తితో తిలకించడం జరుగుతుంది. అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## తల్లిమృతి చెందిన బాధతో తనయుడు మృతి

: 24గంటలలోపు ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి
: బీరవోలులో అలుముకున్న విషాదచాయలు
: పగిడ్యాల జెడ్పీటీసి పుల్యాల దివ్య సంతాపం





**పగిడ్యాల, సెప్టంబరు 9,ప్రభాతవార్త :** తల్లి మృతి చెందిన బాధతో తనయుడు మృతి చెందాడు. 24గంటలలోపు ఒకే కుటుంబంలో తల్లి కుమారుడు చెందడంతో గ్రామంలో విషాదచాయలుఅలుముకున్నాయి. తల్లిమరణించిన బాధను మరువకముందే సోదరడు మృతి చెందడంతో ఆకుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. తల్లిదహనసంస్కారాలు చేసి తమ గ్రామాలకు వెళ్లిన గంటలలోపు అదేకుటుంబంలో మృతి చెందిన సమాచారం తెలియగానే బందుమిత్రులు తిరిగివచ్చి దహనసంస్కారాలకుహాజరయి కన్నీరుమున్నీరైన సంఘటన పగిడ్యాల మండలం బీరవోలు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు రాత్రి కుటుంబసభ్యులతో మాట్లాడిన గుండ్రెడ్డి సుంకమ్మ (95) శుక్రవారం తెల్లవారుఝామున మృతి చెందింది. దీంతో పెద్ద కుమారుడు గుండ్రెడ్డి పక్కీరెడ్డి (70)తనను ఎంతోగారాభంగా పెంచిపెద్దచేసిన తన తల్లి మృతి చెందిన బాధతో కృంగిపోయారు. బందుమిత్రులు పలకరించడంతో అందోళనకు గుర్యారు. తల్లిదహన సంస్కారలకు హాజరై తలకొరివి పెట్టవలసిన తనయుడు పెట్టే పరిస్థితి లేకపోవడం. దీనికి తోడు మూడవ కుమారుడు సుధాకరెడ్డి కర్నూలులో శస్త్రచికిత్స నిమిత్తం అసుపత్రిలో ఉన్నందున తల్లి, సోదరుడు మృతి చెందిన సమాచారం కుటుంబసభ్యులు చెప్పలేదు. పెద్ద కుమారుడు బీపి డౌవున్ కావడం తల్లిమృతి చెందిందనీ అందోళనకరంగా వుండటంతో చిన్నకుమారుడు గుండ్రెడ్డి ప్రతాపరెడ్డి తలకొరివిపెట్టే పరిస్థితి అనివార్యమైంది. పక్కీరెడ్డి నాలుగు రోజుల క్రితం బీపి డౌవున్‌కావడంతో కర్నూలులో చికిత్సపొందిన ఆయన కోలుకోవడంతో శుక్రవారం ఇంటికి రావడం జరిగింది. శుక్రవారం తెల్లవారుఝామున తల్లిమరణించడంతో అందోళనచెందిన పక్కీరెడ్డికి బీపిడౌవున్‌కావడంతో శుక్రవారంరాత్రి 108లో పగిడ్యాల ప్రాథమిక అరోగ్యకేంద్రానికి తరలించారు. పరిస్థితి బాగాలేదనీ కర్నూలుకు తరలించమనీ వైద్యాధికారి డాక్టర్ మోహన్ సూచించడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుఝామున మృతి చెందడంతో స్వగ్రామమైనబీరవోలుకు పక్కీరెడ్డి భౌతికకాయాన్ని తరలించారు. సమాచారం తెలియడంతో జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి పక్కీరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళ్ళుఅర్పించారు. తమ ప్రగాఢసానుభూతితోపాటు సంతాపం ప్రకటిచారు.

వివరాలు 2,లో

## బాబు నేరాలకు శిక్ష

### ప్రజలు గుర్తించి బాబుకు గుణపాఠం చెప్పాలి



2లో

**కర్నూలు సెప్టెంబరు 09, ప్రభాతవార్త :** టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదని వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బీవై.రామయ్య, వైఎస్ఆర్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ స్కిల్ స్కాం బాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిందని 2014 లో ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రెండు నెలల కాలంలోనే ఈ యొక్క స్కాంకు తెర లేపారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడం అనే కాన్సెప్ట్ను వాడుకొని బాబు అతని బృందం రూ.371 కోట్లు ప్రభుత్వ సొమ్ము కాచేశారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం సిమెన్స్ కంపెనీతో రూ.3356 కోట్ల ప్రాజెక్టును ఒప్పందం చేసుకున్నారు. అందులో సీమెన్స్ కంపెనీ 90% గ్రాంట్ ఎయిడ్ గా సమకూరుస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి అందించే వాటా పది శాతం రూ. 371 కోట్లు అని ప్రకటించారు. కేబినెట్ మీటింగ్ అప్రూవల్ చేసి నిధులు విడుదల చేశారన్నారు. తిరిగి ఆ నిదులు 70 సెల్ కంపెనీలకు వచ్చి అక్కడినుంచి బాబు బినామీలకు చేరిందన్నారు. స్కాం కు సంబంధించిన ఫిర్యాదు కూడా బాబు హయాంలోనే ఏసీబీకి అందింది. విచారించాల్సింది పోయి నోట్ ఫైల్ దగ్గర నుంచి కీలకమైన దస్త్రాలను మాయం చేశారు. అసలుకే ఆ ఫైల్ నిబంధన మేరకు కాకుండా అడ్డదారిలో ముందుకు తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ మేరకు జారీ చేసిన జీవోలో ఉన్న విధివిధానాలు సిమెన్స్ కంపెనీతో చేసుకున్న ఎంఒయు లేవు. ఇవి గమనించి బాబు సంతకం చేశాడా లేక గమనించకుండా బాబు సంతకం చేశాడా అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో అప్పటి ఫైనాన్స్ సెక్రటరీ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే సదరు ఫైలు ముందుకు కదిలించి రూ.371 కోట్ల డబ్బును విడుదల చేశామనీ ప్రకటించారు. ఈ విషయంపై వైసిపి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. 2021 నుంచి విచారణ ప్రారంభమైంది. తర్వాత ఆ కేసు సిఐడి కి మార్చబడింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు కూడా విచారణ చేసి బాబును దోషిగా తేల్చాయి. వాటితోపాటు జీఎస్టీ అధికారులు సైతం విదేశాల నుంచి వచ్చిన సెల్ కంపెనీలలో రెండింటిపై విచారణ చేసి అవి పూర్తిగా అక్రమమని తేల్చి బాబును దోషిగా ప్రకటించాయి. ఇక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సిమెన్స్ కంపెనీ ప్రతినిధి కోర్టుకు వచ్చి ప్రభుత్వంతో ఎటువంటి పూర్తిస్థాయి ఒప్పందాలు చేసుకోలేదని అందుకు సంబంధించిన వ్యవహారాలు ఏమాత్రం ముందు కదలలేదని 164 సిఆర్పిసి మేరకు కోర్టుకు వివరించాడు. ఇప్పుడు ఆయన అరెస్టు కావడం తప్పదని ఆయనకు అర్థమైపోయింది అందుకే రెండు రోజుల క్రితం బుద్ధి గుత్తి బహిరంగ సభలో రెండు రోజుల్లో తన అరెస్టు చేస్తారని చెప్పడం జరిగింది. తాజాగా సిఐడి అధికారులు ఖచ్చితమైన ఆధారాలతో పూర్తి చట్ట పరిధిలో చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారు. ఇక్కడితో అరెస్టులు ఆగవు అప్పటి ఐటీ మంత్రి కూడా ఇందులో భాగస్వామి, అరెస్ట్ కూడా జరుగుతుంది. బాబు కూడా చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదు. జగన్ ప్రజలను నమ్ముకున్నారు ఎక్కడ అవినీతి లేకుండా బహిరంగ సభలలో బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లకు డబ్బులు పంపుతున్నాడు. 2.40 లక్షల కోట్ల రూపాయలు బెన్ఫిషర్స్‌కు అందజేశాడు.

## ఎస్ఐ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షల పరిశీలన

### కర్నూలులో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ ఏడిజి అతుల్ సింగ్



**కర్నూలు, సెప్టెంబరు 09, ప్రభాతవార్త :** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ పరిధిలో కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ లో జరుగుచున్న ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ సింగ్ సెలక్షన్ ఎంపికను పరిశీలన చేశారు. అడిషనల్ డీజీతో పాటు కర్నూల్ రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, కర్నూలు 2 వ ఎపిఎస్పీ రేంజ్ బెటాలియన్ డిఐజి సిహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఉన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి దిశా , నిర్దేశం చేశారు.సిబ్బందికి బాగా పని చేయాలని సూచించారు.బయోమెట్రిక్, ఎత్తు, బరువు, చాతీ కొలతల పరికరాలను , కంప్యూటర్ లో సర్టిఫికెట్స్ అప్లోడ్ స్కానర్లు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం 1600 మీటర్లు పరుగు, 100 మీటర్లు పరుగు, లాంగ్ జంప్ ఈవెంట్స్‌లను పరిశీలించారు. ఫిజికల్ మెజర్మెంట్ , ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లలో పాల్గొన్న అభ్యర్థులతో అడిషనల్ డీజీ అతుల్ సింగ్ కొద్దిసేపు మాట్లాడారు. అభ్యర్థులు బాగా రాణించాలన్నారు. అందరూ అర్హత సాధించి , వ్రాత పరీక్షలు బాగా రాసి ఎస్ఐ ఉద్యోగాలు సాధించాలన్నారు. 11 వ రోజు కొనసాగిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలలో మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 397 మంది ఎంపికయ్యారు. పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ2 వ బెటాలియన్ లో 11 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి . కృష్ణ కాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షించారు. 800 మంది అభ్యర్దులకు గాను 570 మంది అభ్యర్దులు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో మంది 514 అభ్యర్థులు పాల్గొన్నారు. 453 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 453 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 294 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 453 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 396 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 397 మంది అర్హత సాధించారు.

## చంద్రబాబు అరెస్టుతో..ఎన్‌టిఆర్ శాపం ఫలించింది..!

:- స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట భారీ స్కాం చేసి ప్రజాధనాన్ని లూటీ చేసిన పెద్ద అవినీతిపరుడు చంద్రబాబు

:- మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుతో..దివంగత నందమూరి తారక రామారావు శాపం ఫలించిందని..మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం మంత్రి జయరాం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబును అక్రమ అరెస్టు చేయలేదన్నారు. తెదేపా ప్రభుత్వ 14ఏళ్ల పాలనలో చంద్రబాబు ఎన్నో అరాచకాలు చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ముసుగులో సిమెన్స్ కంపెనీతో ఓ ప్రాజెక్టుకు రూ.3356 కోట్లతో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 90శాతం సిమెన్స్ పెట్టుబడి 10శాతం ప్రభుత్వం పెట్టబోతున్నట్లు ప్రచారం చేసుకున్నారన్నారు. కానీ ఒక్క పైసా కూడా పెట్టుబడి పెట్టలేదన్నారు. చంద్రబాబు మాత్రం అధికారులపై ఒత్తిడి తెచ్చి జిఎస్‌టితో కలిపి రూ.371కోట్లు విడుదల చేయించారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ డబ్బును ఆయా కంపెనీల ద్వారా చంద్రబాబు అండ్ గ్యాంగ్ జేబుల్లోకి వెళ్లిందని ఆరోపణలు చేశారు. ఈ అవినీతిపై విచారణ జరిపిన సిఐడి సాక్ష్యాధారా లతో బాబును అరెస్టు చేసిందన్నారు. ప్రభుత్వ డబ్బు రూ.371కోట్లు అవినీతి జరిగిందని కేబినెట్‌ను తప్పుదారి పట్టించారని మంత్రి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరిట భారీ స్కాం చేసి ప్రజాధనాన్ని లూటీ చేసిన పెద్ద అవినీతిపరుడు చంద్రబాబు అని మంత్రి ఆరోపించారు.

## యువకుడు ఆత్మహత్య

**మిడుతూరు, సెప్టెంబర్09, ప్రభాతవార్త ;** మండలంలోని తలముడిపి గ్రామానికి చెందిన యువకుడు నాగార్జున తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు పెళ్లి కాలేదని తాగుడుకు బానిసయ్యాడని శనివారం ఉదయం ఇంటి తలుపులు తెరవకపోతే అనుమానం వచ్చి పరిశీలించగా ఈ సంఘటన బయటపడినట్లు తెలిసింది. ఈ విషయంపై కుటుంబీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## కక్షలు పెంచుకుని ప్రశాంతతకు దూరంగా ఉండకండి-లోకఅదాలత్‌లో జర్జి

**కోవెలకుంట్ల,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** పచ్చఉన్న పల్లెల్లో కక్షలు పెంచుకుని ప్రశాంతతకు దూరముగా ఉండటము కంటే ఐకమత్యముగా జీవిస్తు ఏ టెక్షన్ లేకుండా జీవించాలని జూనియర్ సివిల్ జర్జి షేక్ అబ్దుల్ రహమాన్ చెప్పారు. శనివారము జాతీయ మెగా లోక్అదాలత్ కోవెలకుంట్ల జూనియర్ సివిల్ కోర్టులో హైకోర్టు అదేశాల మేరకు జర్జిఅబ్దుల్ రహమాన్ నిర్వహించారు. ఈ సందర్బముగా అయన మాట్లాడుతూ పైరు పక్షాదులు, పాడి పంటలతో కళ కళాడాల్సిన పల్లెలో అనవసరముగా కక్షలు పెట్టుకుని నిత్యము కుటుంబాలకు దూరంగా ఉంటూ టెక్షన్‌తో జీవించడము మాని అందరు కలిసి కట్టుగా ఉండి గ్రామాల అబివృద్ది కోసం పాటుపడాలని చెప్పారు.ఎప్పుడైతే మనిషులు ప్రశాంతముగా జీవిస్తారో వారు ఎక్కువ కాలము జీవిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో 76క్రిమినల్ కేసులకు పరిసా ్కరము చూపించారు.అలాగే 3 సివిల్ కేసులకు, 1 చెక్‌బౌన్ కేసుకు, 5భరణము కేసులకు అయన పరిస్కారము చూపించారు.అలాగే 10నేరము ఒప్పుకోలు కేసులకు పరిసా ్కరము చూపుతూ రూ 154200 జరిమాన, అలాగే 262 పెట్టి కేసలకు గాను రూ 477450 జరిమాన, అలాగే 8 ప్రీలిటికేషన కేసులకుగాను రూ 650560 జరిమాన విదించారు ఈ అదాలత్‌లో మొత్తం రూ1282210 వసూలు చేశారు లాయర్లు జియల్ నరషింహులు, రమేష్, చంద్రుడు, నాగేషు, ఖాశీం, ఓబులేసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై టిడిపి శ్రేణులు నిరసనలు



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్09 ప్రభాతవార్తః** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి నిర్ధక్ష్యంగా అర ్ధరాత్రి తీసుకోని పోవడాని నిరసిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం సోమప్ప,అంబెద్కర్ సర్కిల్ నందు నిరసనులు చేపట్టారు. ఈసందర్భంగా టీడిపి నాయకులు మాట్లాడుతూ ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా కక్షపూర్తింగా కేసులు నమోదు చేసి తీసుకోని పోవడం ఎంత వరకు సభబు అని అన్నారు. నల్లబ్యాడ్జిలు ధరించి సిఎం డౌన్‌డౌన్ అంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అదేవిధంగా సాయత్రం అంబెద్కర్ సర్కిల్ నందు కాగడాలతో టీడిపి శ్రేణులు నిరసనలు తెలిపి మా జాతియ నాయకుడు నారా చంద్రబాబునాయుడును విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున్న రాస్తోరోకోలు, నిరసనలు, ధర్నాలు చేస్తామని వారు హెచ్చిరించారు. ఈకార్యక్రమంలో పట్టణ,గ్రామాల టీడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## పగిడ్యాల పంచాయతీలో తగ్గుముఖంపట్టిన అతిసార

**పగిడ్యాల, సెప్టంబరు 9, ప్రభాతావర్త :** పగిడ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని అంజనేయనగర్, బీరవోలు, పగిడ్యాలలో అతిసార తగ్గుముఖం పట్టిందనీ ప్రాథమిక అరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. శుక్రవారం రాత్రి 12గంటలనుండి శనివారం సాయంత్రం వరకు 12 అతిసార కేసులు నమోదు కావడం జరిగిందనీ డాక్టర్ మోహన్ తెలిపారు. పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని రాష్ట ఎపిడమాలజిస్టు వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. చికిత్స పొందుతున్నవారిని పరిశీలించారు. అతిసార విజృంబించడానికి గల కారణాలపై ఆరాతీశారు. వాటర్ లీకేజికారణంగా అతిసారరావడం జరిగిందనీ, లీకేజిలు ఎక్కడవున్నాయో వాటిని గుర్తించి మరమత్తులు చేపట్టాలనీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చూసిచారు. అదేవిధంగా వాటర్ సరఫారు నాలుగు రోజులు నిలిపివేసి ట్యాంక్‌లను శుభ్రంచేయించి క్లోరినేషన్ చేయిచాలనీ, ఆర్ఓ వాటర్‌ను ప్రజలకుసరఫరాలేయాలనీ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రాథమిక అరోగ్యకేంద్రంలో ఉంటి అనివసతులను పరిశీలించిన రాష్ట్ర ఎపిడమాలజిస్టు వెంకటేశ్వర్లు నీటిపైన ప్రత్యేక దృష్టి సారించి శుద్దజలాలను ప్రజలకు సరఫరాచేసేందుకు చర్యలుతీసుకోవాలనీ ప్రత్యేకంఅ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అయన సూచించారు. ప్రాథమిక అరోగ్యకేంద్రంలో వైద్యులకు, సిబ్బందికి ముందుజాగ్రత్తగా అతిసార లక్షణాలువుంటే చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర ఎపిడమాలజిస్టు వెంకటేశ్వర్లు సూచించారు. ప్రాథమి అరోగ్యకేంద్రంలో అశాకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం వైద్యాధికారి డాక్టర్ మోహన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భగా అయన మాట్లాడుతూ అరోగ్యకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అతిసరా, అరోగ్యపై అవగాన కల్గించాలన్నారు. ఇద్దరు కార్యకర్తలు 30 ఇండ్ల చొప్పున ఇంటింటికి వెళ్లి సర్వేనిర్వహించాలన్నారు. కోరినేషన్ ట్యాబిలెట్లు అందజేసి త్రాగేనీటివేసుకుని త్రాగాలనీ చెప్పాలన్నారు. అతిసార పూర్తిగా నివారించేందుకు మెడికల్ క్యాంపులుసచివాలయం వద్ద -1. బీనవోలు సబ్‌సెంటర్‌వద్ద -1. ప్రాథమిక అరోగ్యకేంద్ర అవరణంలో -1. పగిడ్యాల బస్టాండులో -1. అంబేద్కర్ కాలనీలో -1 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సరిపడు మందులు అందుబాట్లో వుంచుతున్నట్లు ప్రాథమిక అరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంల డాక్టర్లు అనిల్‌కుమార్, యశశ్వని, కాంతారావు నాయక్, రాజు, సిహెచ్ఓ రామగురప్ప, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, అరోగ్యకార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

## గర్భిణి స్త్రీలకు ఉచిత బోజన వసతి



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్09 ప్రభాతవార్తః** ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాల నందు శనివారం గర్భిణి స్త్రీలకు ఉచిత భోజన వసతిని మార్నింగ్ ఫ్రెన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల స్కానింగ్ డే రోజు గర్భిణి స్త్రీలు ప్రభుత్వ వైద్యశాలకు వస్తుంటారని పట్టణ, గ్రామాల నుండి వచ్చిన వారికి తమ వంతుగా ఉచిత భోజన వసతిని ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల స్కానింగ్ డే రోజు ఉచిత భోజన వసతి ఉంటుందన్నారు. ముఖ్యంగా స్నేహితులు దినోత్సవం రోజు మిత్రులందరు కలిసి తమవంతుగా సేవ కార్యక్రమాని చేపటామని నిర్వాహకులు తెలిపారు. ఉచిత భోజనం పెట్టి మాకు సహకరిస్తున్న వారికి ప్రత్యేక ధన్యావాదాలు కుటుంభ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ముల్లా కరీములు, రాజశేఖర్, హరి, ప్రసాద్, రాజన్న, నందిశ్రీను, కంఠ, కృష్ణారెడ్డి, రావి, శ్యామ్,రాము, తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి మహోత్సవంకు సీతారామిరెడ్డికి ఆహ్వానం

**మంత్రాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఉరుకుంద పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఉరుకుందు ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా చివరి సోమవారం మహాపల్లకి మహోత్సవంకు రావాలని కోసిగి మండలం కందుకూరు గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్,నాయకులు నాదునిగి నాగరాజులు శనివారం టిడిపి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డిని ఆహ్వానించారు. ముందుగా సీతారామిరెడ్డికి పుష్పగుచ్ఛంఅందజేసి ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. తప్పకుండ పల్లకి మహోత్సవానికి వస్తానంటూ నాయకులకు సీతారామిరెడ్డి హామీ ఇచ్చారు.వీరివెంట నాయకులు తాయన్న,నాగిరెడ్డి,దేవేంద్ర,వీరయ్యగౌడ్,వీరారెడ్డి,నారాయణ తదితరులు ఉన్నారు.

## కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయంలో మారుమోగిన హరినామం

**దేవనకొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు నందు కొలువైన కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయంలో కౌలుట్ల హరినామంతో మారుమోగింది. శనివారం శ్రావణమాస చివర శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో అశేష భక్తజన సందోహం మధ్య స్వామి వారిని,అమ్మవారిని గజవాహనంపై అలంకరించి ఊరేగింపు మధ్య వీధుల్లో ఊరేగించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. పి కోటకొండ భక్తజన బృందం భజన చేసి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చిన్న కౌలుట్లయ్య,కౌలుట్ల కృష్ణమూర్తి,ఆర్ వెంకటేశ్వరరెడ్డి,జయన్న, పూజారులు,భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

**ఆస్పరి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అందులో భాగంగానే శాశ్వత భూహక్కు పత్రాలను రైతులకు అందచేయడం జరిగిందని జెడ్పిటిసి దొరబాబు,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త సుంకర రామాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని శంకరబండ సచివాలయంలో ఈఓఆర్డి సూర్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు యాజమాన్య ఆస్తి ద్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శంకరబండ,తురవగల్లు గ్రామాల్లో భూసర్వే చేసి శాశ్వత పత్రాలను రైతులకు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య,కోకన్వీనర్ పురుషోత్తమ్ రెడ్డి,సచివాలయ కన్వీనర్ రాజన్న,ఓబులేసు,నరసప్ప,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం..!

-- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్

**ఆలూరు,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వామికమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుపై ప్రభుత్వం సిఐడి ద్వారా అక్రమకేసులు బనాయించి అరెస్టు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక చంద్రబాబుపై కేసులు పెట్టించారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే బుద్ది చెబుతారన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం సాగిస్తున్నది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు. అక్రమంగా ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించడం, ఉద్యమాలు,నిరసనలు నిర్వహించడం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన స్కాం కారణంగా ఈ అరెస్టు జరిగినట్లు చెబుతున్నా ఎటువంటి ఆధారాలు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. అప్రజాస్వామికంగా జరిగిన ఈ అరెస్టును అన్ని ప్రజాసంఘాలు వ్యతిరేకిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ రాస్తారోకో

**గడివేముల, సెప్టెంబర్09, ప్రభాతవార్త ;** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ శనివారం మండలకేంద్రమైన గడివేములలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న వైఎస్ జగన్ అవినీతిని ప్రశ్నిస్తున్న చంద్రబాబునాయుడిని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో టీడీపీ పార్టీ విజయం సాధిస్తుందన్న సంకేతాలు వస్తున్నాయని,ప్రరజాదరణను తట్టుకోలేక వైఎస్ జగన్ కుట్రలు, కుతంత్రాలు పన్ని చంద్రబాబును అరెస్టు చేయడం తగదన్నారు. సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అరెస్టు దుర్మార్గమని, కక్ష సాధింపు ధోరణితో అరెస్టులు చేస్తున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మంటల కలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ ఆధారాలు లేకపోయినా, కేవలం కక్ష్య సాధింపు ధోరణితో అరెస్టులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి, మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, బత్తుల సుభద్రమ్మ, వడ్డు లక్ష్మిదేవి, ఐటీడీపీ అధ్యక్షుడు రాజు, గంజర్ల గణేష్‌రెడ్డి, బాబునాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం సరఫరాపై దాడులు....

– నలుగురు అరెస్ట్, కారు సీజ్

**ఆదోనిటౌన్, సెప్టెంబర్09, ప్రభాతవార్త ;** అక్రమంగా మద్యం తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, కారును సీజ్ చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ శనివారం విలేకరులకు తెలిపారు. ఆదోని మండలంలోని పెద్దపెండేకల్ గ్రామంలోని హనుమప్పగుడి క్రాస్ వద్ద ఇస్వీ గ్రామానికి చెందిన పి.ఉసేన్‌సాబ్, పెండేకల్‌కి చెందిన ఎం.గోపాల్, కామవరం గ్రామానికి చెందిన హమీద్, హోల్వికి చెందిన ఖాసీం అనే నలుగురు వ్యక్తులు కారులో 40 బాక్సులు ఓసీ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం రవాణా చేస్తుండగా పట్టుబడ్డారన్నారు. వారిని అరెస్టు చేసి, ప్రాపర్టీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదనరెడ్డి, శివప్రసాద్, పీసీలు సోమేష్, శ్రీనివాస్, రోహిన్, సుధాకర్ పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు సిగ్గుచేటు

**తుగ్గలి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు సిగ్గుచేటని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి,ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటపతి,వైస్ ఎంపిపి కొమ్ము వెంకటేష్,ఎస్‌టి సెల్ జిల్లా కార్యదర్శి రామునాయక్,బిసి సెల్ మండల అధ్యక్షులు సంఘాల కృష్ణలు విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వారు టిడిపి కార్యకర్తలతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి బెంగళూరు-మంత్రాలయం ప్రధాన రహదారిపై బైఠాయించి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో తుగ్గలి,జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు తన సిబ్బందితో పోలీస్ వాహనములో టిడిపి నాయకులను స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష నేతను అర్ధరాత్రి అరెస్టు చేయడం జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ అక్రమ అరెస్టులతో ఆనందపడుతున్న వారంతా రాబోయేది టిడిపి ప్రభుత్వమని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు అధికార అండతో చేస్తున్న ప్రతి పాపానికి రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటస్వామి,శ్రీనివాసగౌడ్,జొన్నగిరి రవి,హోటల్ మల్లి,లక్ష్మణ స్వామి,తుగ్గలి మాజీ ఎంపిటిసి వల్లే వెంకటేష్,శభాష్‌పురం శ్రీరాములు,మోహన్,తెలుగు యువత మండల అధ్యక్షుడు సత్యప్రకాష్,తిరుపాల్ నాయక్,చెన్నంపల్లి రాజేంద్రగౌడ్,గిరిగెట్ల మల్లి,చక్రపాణి, ఏకాంత్,మీటు నాయక్‌తో పాటు తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్ర

**హాలహర్వి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** టిడిపి నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు రాజకీయ కుట్ర అని టిడిపి నాయకులు పచ్చారపల్లి ప్రహ్లాదరెడ్డి,బేవినహాల్ సుధాకర్‌లు అన్నారు. టిడిపి నేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రమైన హాలహర్విలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం టిడిపి నేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం దారుణమన్నారు. రోజురోజుకు చంద్రబాబునాయుడుకు ప్రజాధారణ పెరుగుతుండడంతో జీర్ణించుకోలేక వైసిపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వారు ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా టిడిపికి జన ఆదరణ ఉన్నంతవరకు ఎవ్వరు ఏమీ చేయలేరని వారన్నారు. ప్రభుత్వం గత నాలుగేళ్ల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండానే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబును విడుదల చేసేంతవరకు ఉద్యమం ఆగదని వారు హెచ్చరించారు. గడిచిన నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండ టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. వచ్చేఎన్నికల్లో వైసిపికి పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్,యల్లప్ప,పూజారి మల్లన్న,వీరేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## అడ్డంగా దొరికిన చంద్రబాబు

**పెద్దకడబూరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** స్కిల్ డెవలప్‌మెంట్ రూ.300 కోట్ల కుంభకోణంలో అడ్డంగా దొరికిన దొంగ చంద్రబాబని అతన్ని అరెస్టు చేస్తే తప్పేంటని చట్టానికి ఎవరూ అతీతులు కారని వైసిపి యువజన రాష్ట్ర విభాగం కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేస్తే ఏదో మునిగిపోయినట్లు టిడిపి నాయకులు రచ్చ చేస్తున్నారని తప్పు చేయకుంటే చంద్రబాబుకు భయం ఎందుకని ప్రశ్నించారు.నిప్పులా బ్రతుకుతానని చెప్పే చంద్రబాబు ధైర్యం ఉంటే సిఐడి విచారణకు సహకరించాలన్నారు.గతంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రబాబు కాంగ్రెస్‌తో చేతులు కలిపి అన్యాయంగా 16 నెలలు జైలులో పెట్టించింది చంద్రబాబు కాదా అది మరచిపోతే ఎలా అన్నారు.ఇప్పటికైనా చంద్రబాబు విచారణకు సహకరించి తాను ఏతప్పూ చేయకపోతే నిప్పులాగ బయటపడాలన్నారు.అరెస్టు డ్రామాతో చంద్రబాబు ఎన్ని వేశాలు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి,మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,రవిచంద్రారెడ్డి,గజేంద్రరెడ్డి,సర్పంచ్ ఇస్మాయిల్,సత్య, చంద్రశేఖర్, శేర్‌ఖాన్,అమీర్‌ఖాన్,విజయ్,లక్ష్మణ్ణ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలలో జి.20 నేషన్స్ మాక్ సమావేశం

**వెలుగోడు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి.20 నేషన్స్ మాక్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులువివిధ జాతీయ పతాకాలను స్వయంగా తయారు చేసి జి20 దేశాల అధ్యక్షుల పేర్లతో ఆసీనులై వారి వారి దేశాల అభివృద్ధి కోసం జి20 దేశాలతో కలిసి ఏ విధంగా పని చేయాలో అన్న విషయాలన్నింటిని వారు విద్యార్థిని విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. సామాన్యునికి అర్థమయ్యే విధంగా జి 20 దేశాల సమావేశ ఇతి వృత్తాన్ని కళ్ళకు కట్టినట్లుగా పాఠశాల విద్యార్థులు స్పష్టం చేశారు. ద్వైపాక్షిక ఒప్పందాలు, చంద్రయాన్ 3, విజయవంతం విషయాలు డిజిటల్ ఇండియా, మేక్ ఇండియా మొదలగు విషయాలపై దేశం సాధించిన ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరావు అధ్యక్షత వహించి దిశశా నిర్దేశ్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## వైకాపా చేతిలో ప్రజాస్వామ్యం ఖూనీ

**తుగ్గలి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని టిడిపి పార్టీ ఎస్‌టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటపతి,ఎస్‌టి సెల్ జిల్లా కార్యదర్శి రామునాయక్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు,లోకేష్‌లకు వస్తున్న ప్రజాధారణ చూసి ఓర్వలేక ఎటువంటి సంబంధం లేని కేసులో కావాలనే ఇరికించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు అరెస్టుతో వైసిపి అరాచకపాలన మరోసారి బయటపడిందని వారు ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టును వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ గిరిజన నాయకుడు తిరుపాల్,తెలుగు యువత నాయకుడు ఏకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**నందికొట్కూరు,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నంద్యాల జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అలాగే ఇమ్యునైజేషన్ ఎఫ్.డి.పి. ప్రోగ్రాం, జగనన్న సురక్ష ప్రోగ్రాంపై మెడికల్ ఆఫీసర్ డా.సుబ్రమణ్యం అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఆరోగ్య విస్తరణాధికారి ప్రభాకర్‌రెడ్డి, స్టాఫ్ నర్స్ గీత సునీత, ఫార్మాసిస్టు వెంకటసుబ్బయ్య, సూపర్‌వైజర్ మహాబూబ్‌బాష, ల్యాబ్ టెక్నిషన్ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో మాజీ ఎంపిటిసి రమావత్ లక్ష్మీ మృతి



**తుగ్గలి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మీటేతాండ గ్రామంలో మాజీ ఎంపిటిసి రమావత్ లక్ష్మీ తన అభిమాన నేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును టివీలో చూసి తట్టుకోలేక గుండెపోటుకు గురై మృతిచెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు,నలుగురు కుమార్తెలు ఉన్నారు. దీంతో మృతురాలి కుటుంబానికి టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు చౌదరి,ఎస్‌టి సెల్ జిల్లా కార్యదర్శి రామునాయక్‌తో పాటు మరింతమంది తెదేపా నాయకులు,కార్యకర్తలు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అక్రమ అరెస్టులు అపాలి, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రానికి మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకునిగా 45 సంవత్సరాలు సుధీర్ఘ రాజకీయ అనుభవంతో రాష్ట్రానికి సేవలు అందించిన నారా చంద్రబాబు నాయుడును శనివారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన వారని తనలాగే ఒక్కరోజు అయిన చంద్రబాబును జైలులో పెట్టించాలని కుటిలత్వంతో మచ్చలేని నాయకుడు చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో పేరు లేకపోయినా అధికారాన్ని అడ్డుపెట్టుకొని డిఐజి రఘురామిరెడ్డి అర్ధరాత్రి తీవ్రవాదిని అరెస్టు చేసినట్లు చంద్రబాబును అరెస్టు చేయడం నీతిమాలిన చర్య అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా అరెస్టు చేసినప్పటికి చంద్రబాబ నాయుడు పార్టీ క్యాడర్‌ను, ప్రజలను సంయమనం ఉండాలని కోరారంటే అది వారికి ప్రజల పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఉన్న గౌరవం అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ఓడిపోతామన్న భయం పట్టుకుందన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు, నారా చంద్రబాబు నాయుడు సభలకు వస్తున జనాలను చూసి జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పాలన గాడితప్పిందని, ఆర్థికంగా దివాలా తీసిందని శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఏ వర్గం వారిని కూడ జగన్ వదలడం లేదన్నారు. నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, లీగల్‌సెల్ అధ్యక్షులు కె ఇ జగదీష్, యువత అధ్యక్షులు ఎస్ అబ్బాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు డి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు దుర్మార్గపు చర్య

**నందవరం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏ-1గా ఉన్నారంటూ నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తు ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు నందరంలో టిడిపి నేతలు శనివారం బంద్‌కు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయం నుంచి బస్‌స్టేషన్ వరకు మాజీ జడ్పీటిసి వైస్ చైర్మన్ పుష్పావతి ర్యాలీ నిర్వహించి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తు సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అంటూ నినదించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు నడిరోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిన్నరాముడు, మస్తాన్ సాబ్, గురురాజారావు దేశాయ్, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, రైమాన్ జగదీష్, వీరేష్, జగ్గాపురం వీరన్న, చిన్న కొత్తిలి బ్రహ్మనందరెడ్డి, సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దిలేటిస్వామి రూ.9.55లక్షల ఆదాయం

**బేతంచెర్ల,సెప్టెంబర్9,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.9.55,014ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు.వివిధ సేవా టిక్కెట్లతోపాటు లీజులు,విరాళాలు రూపాల్లో ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఈవో సూచించారు.

## నారా చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య - టీడీపీ నాయకులు

**బేతంచెర్ల,సెప్టెంబర్9,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి,మండల కన్వీనర్ యల్ల నాగయ్యలు అన్నారు.నంద్యాలలో ఏపీసీఐడీ చంద్రబాబు నాయుడి అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ స్తానిక పార్టీ కార్యాలయం నుండి పాతబస్టాండ్ వరకు నల్లబ్యాడ్జిలతో శనివారం ర్యాలీ చేపట్టారు.అనంతరం రోడ్డు పై బైఠాయించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటమి భయంతోనే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌లు,అక్రమ కేసులు బనాయిస్తుందని ఇలాంటి వాటికి టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఎవరు బెదరరాని హెచ్చరించారు.రాష్ట్రంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడిని సీఐడీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని వారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్‌వ్యవస్థ ప్రభుత్వానికి తొత్తుల్లా వ్యవహరిస్తుందని రాబోయే కాలంలో దాని పర్యావనసనాలు అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్,ఉన్నం సుధాకర్,తిరుమలేష్ చౌదరి,టీడీపీ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,సర్పంచ్‌లు శ్రీనివాసయాదవ్,నాగరాజు,కౌన్సిలర్లు రామాంజనేయులు,రామగోపాల్,ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాయక్,మేకల నాగరాజు,రూబెన్,ఆవుల రామకృష్ణ,టైలర్ రాముడు,విజయ్‌కుమార్,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సచ్ఛీలతను నిరూపించుకోవాలి

**చాగలమర్రి,సెప్టెంబర్9,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మీద వచ్చిన ఆరోపణల పై శిక్ష తప్పదని లేదంటే వారు కోర్టులో సచ్ఛీలతను నిరూపించుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్ తెలిపారు.శనివారం స్థానిక మహబూబ్‌వలి కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అరెస్ట్ చట్టప్రకారమే జరిగిందన్నారు.స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అవినీతికి పాల్పడడంతోనే అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.తన మీద వచ్చిన ఆరోపణలను కోర్టులో నిరూపించుకుని నిర్ధోషిగా బయటపడేలా తప్ప రొచ్చుగొట్టే ధోరణిలో వ్యాఖ్యలుచేసి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయరాదన్నారు.గతంలో మాజీ ముఖ్యమంత్రుల పై కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి,అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి పై వచ్చిన అవినీతి ఆరోపణలు ఎదుర్కొని ఒక్కొక్కటిగా బయటపడడంలేదా అని ఆయన ప్రశ్నించారు.నిజాయితీ నిరూపించుకోని 2024 ఎన్నికల్లో ప్రజామద్దతు పొందాలన్నారు.చట్టానికి ఎవరు అతీతులు కాదని మంచి చేస్తే దేవుడి దయ ఎప్పుడు వారిమీద ఉంటుందన్నారు.14ఏళ్లుగా ముఖ్యమంత్రి,40ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు కేవలం ఒక కేసుకే భయపడటం ఏమిటని ప్రశ్నించారు.అప్పుడు ఉన్న మీ ప్రభుత్వంలో టీడీపీకి ఇప్పుడున్న టీడీపీకి తేడా లేదా అని ప్రశ్నించారు.కేవలం ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నరన్నారు.అరెస్ట్ చేస్తారని గత నాలుగు రోజుల ముందే ప్రజలకు చెప్పుకుంటూ తిరగడం ఏమిటని ప్రశ్నించారు.2014 నుండి 2019 వరకు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశం చేశారన్నారు.ఇష్టమొచ్చినట్లు తమ నాయకుడి పై ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిపి పత్తి నారాయణ,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,వెంకటరమణ,గణేష్‌రెడ్డి,గేట్ల మాబు,బాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు

**హొళగుంద,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు దుర్మార్గపు చర్య అని తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం,గాదిలింగ,శేషగిరిలు అన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శనివారం స్థానిక బస్టాండ్‌లో దుకాణాలు బంద్ చేయించి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐడి పోలీసులు మాజీ సిఎం చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏ1గా ఉన్నారంటూ నంద్యాలలో అక్రమ అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికార మదంతో అహంకారపూరిత ధోరణితో తమ అసమర్థ వైఫల్యాల పరిపాలనను కప్పిపుచ్చేందుకు,ప్రజల దృష్టిని మళ్లించాడానికి సరైన ఆధారాలు లేకుండ అర్ధరాత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యపాలనను ఎండగట్టేగలిగే,ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకు పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈ అరెస్టు కేవలం రాజకీయ దురుద్దేశంతో చేశారన్నారు. రాత్రినకా..పగలనకా..రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు అనునిత్యం ప్రజల తరుపున పోరాటం చేసే వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈ అక్రమ అరెస్టులు చేయడం వల్ల సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సైకో జగన్ పాలనలో రాష్ట్రంలో అక్రమ అరెస్టులు పెరిగిపోతున్నాయని వైసిపి పతనం మొదలైందని వారన్నారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత మోయిన్,వీరేంద్ర,దేవేంద్ర,హనుమంతు,జుమ్మా సలీం,నబీరసూల్,మంజునాథ్, మల్లికార్జున,ఎర్రిస్వామి,తిక్కస్వామి,హబీబుల్లా,సాయిభేష్,సమీవుల్లా,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం

**దేవనకొండ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్టు దుర్మార్గ చర్య అని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్,మండల నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్నలు అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ దేవనకొండలో షాపులు బంద్ చేయించి పత్తికొండ-కర్నూలు రహదారిపై రాస్తారోకో చేపట్టి సిఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకి ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ అరెస్టు చేయడం భాదాకరమన్నారు. టిడిపి ప్రజాధారణ చూసి ఓర్వలేకనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామారావునాయుడు, మలకన్న, ఆకుల వీరేష్,మల్లయ్య,ఎంపిటిసి తిమ్మప్ప,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య,రాజ శేఖర్‌గౌడ్, మల్లేపల్లి రంగడు,మల్లికార్జునగౌడ్,బండ్లయ్య ,రాజాసాహెబ్,వెంకటస్వామిగౌడ్,గిడ్డయ్యగౌడ్, తిమ్మప్ప, రమణారెడ్డి,రాజగోపాల్ గౌడ్,జాన్సన్ బాబు,రామాంజనేయులు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులు, కార్యకర్తలకు ఇది బ్లాక్‌డే

**ఆస్పరి,సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం దుర్మార్గమని ఎంపిటిసిలు నరసన్న,రహంతుల్లా,టిడిపి నాయకులు సతీష్‌కుమార్,మాజీ మండల కన్వినర్ శ్రీనివాసగౌడ్,సాలీసాహెబ్‌లు విమర్శించారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెదేపా నాయకులు,కార్యకర్తలకు ఇది బ్లాక్‌డే అని అన్నారు. చంద్రబాబును విడుదల చేయకపోతే రాష్ట్రంలో అతి పెద్ద నిరసలు,ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్దిలోకి తీసుకురావడానికి చేస్తున్న కార్యక్రమాలు చూసి ఓర్వలేకనే సైకో ముఖ్యమంత్రి అరెస్టు చేయించారన్నారు. రాబోవు రాజుల్లో సిఎం జగన్‌కు పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు వీరేష్,శ్రీనివాసులు, రాఘవేంద్ర,గోపాల్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.